# "బైబిలు సంబంధమైన నామములు మరియు వాటి అర్థము"

## (BIBLICAL NAMES AND THEIR MEANING)


**గ్రంథకర్త WRITER:**
**PASTOR : R.WEY**
**GERMANY**

**అనువాదము:-**
**పాస్టరు: రూబేను గార్లపాటి**
**పొన్నూరు.**


1



## బైబిలు నందు 3000లకు పైగా నామములను కనుగొనగలం

**వివిధ వాటి నామాలు....**

1. **వ్యక్తులు**
2. **జంతువులు**
3. **మొక్కలు**
4. **పట్టణాలు**
5. **నదులు**
6. **పర్వతాలు మరియు శిఖరాలు**
7. **భూములు మరియు దేశాలు**
8. **విగ్రహాలు - దేవతలు**
9. **ఆత్మలు**

## బైబిలు సంబంధమైన నామాల యొక్క అర్థములు (BIBLICAL NAMES HAVE A MEANING)

పురాతన కాలము నుండా యావే **(YHWH)** అనే పదముతో అనేకమైన నామములు సంబందమును కలిగియుండెను. అనగా, **"Ye"**(ఎ) **"Yah"**(యా), **"Yo"**(యో) మొదలగు అక్షర సముదాయముతో సంబంధము కలిగియున్నట్లు మనము గుర్తించగలము.

**నామమునకు ముందు:**

1. **యెహోషాతు (Yehoshaphat) = దేవుడే నాకు న్యాయాధిపతి**
2. **యెహు (Yehu) = ప్రభువై యున్నాడు**
3. **యోయెల్ (yoel) = దేవుడు ప్రభువై యున్నాడు**
4. **యోసేఫ్(Yoseph) = ఆయనే సమకూర్చును.**

పేరునకు చివరలో :-

1. పేరునకు చివరలో ప్రభువు గూర్చి తెలిపే యాహు (Yehu), జ (Jah), అదెర్ (Oder) , య (iah), ఎల్ (El) మొదలగునవి మనము కనుగొనగలము.

1. ఏలియా (Elijah) = దేవుడే ప్రభువు
2. నెహెమ్యా (Nehemiah) = దేవుని ఆదరణ
3. దానియేలు (Daniel) = దేవుడు నా న్యాయాధిపతి
4. నతానియేలు (Nathaniel) = దేవుని అనుగ్రహం

### 5. ఆసక్తికరమైన పేర్లు (Interesting Names)

- మోషే (Moses) = నీళ్ళ నుండి తీయబడుట
- యెహోవా (Jehoshua) = ప్రభువే రక్షణ (రక్షకుడు)
- హోరేబు (Horeb) = దేవుని పర్వతము
- పెంతెకోస్తు (Pentecost) = 50 వ దినము
- యొర్దాను (Jordan) = పై నుండి దిగుట
- యెరికో (Jericho) = అమావాస్య పట్టణం



# మొదటి - భాగం
## వాగ్దాన దేశమునకు ప్రయాణము
## (The Journey toward the Promise Land)

- **ఈ అధ్యాయాలు మనము వాస్తవాన్ని చూచుటకు మరియు ఆత్మీయ విషయాలు నేర్చుకొనుటకు మనకు దోహదపడతాయి.**

## బైబిలు - దేవుని యొక్క రహస్యాలు
## (Bible - God's secrets)

- మోషే ధర్మశాస్త్రము నందలి, గుడారము, యాజకత్వము మరియు ఐగుప్తునుండి దేవుని పర్వతమునకు ప్రయాణము మొ॥నవి ఇవి అన్నియు రాబోయే అనగా ముందు జరుగబోయే వాటి యొక్క ముంగుర్తు మరియు చాయలై యున్నవి.
- మరియు అవన్నియు బహులోతైన బావమును కలిగియుండెను. బైబిలు సంబంధమైన నామాలకు లోతైనా అర్థము వుందా? వాటిని కనుగొందుము.

## ధర్మశాస్త్రము రాబోయే వాటిలో ఒకచాయ
## (The Law is part of the shadow)

**హెబ్రి (Heb)10:1 :-** ధర్మశాస్త్రము రాబోవుచున్న మేలుల చాయ గలదియే గాని ఆ వస్తువుల నిజ స్వరూపము గలది కాదు గనుక ఆ యాజకులు ఏటేట ఎడతెగకుండ అర్పించు ఒక్కటే విదమైన బలులు వాటిని తెచ్చువారికి ఎన్నడును సంపూర్ణసిద్ధి కలుగ జేయనేరవు.

- పాత నిబందనలోని బలుల యొక్క రక్తము పాపములను తీసి వేయలేక పోయెను. అవన్నియు ఒక మంచి దినాన్ని సూచించుచున్నది. అదే ప్రభువైన యేసు క్రీస్తు యొక్క బల్యర్పణ దేవుని కుమారుడైన యేసు రక్తము సమస్థ మానవాళి పాపములన్నింటి తీసివేసి, పాపము నుండి విమోచన అనగాపాప క్షమాపణ కలుగజేసెను.

**అమావాస్య పండుగ, విశ్రాంతి దినాలు మరియు ధర్మశాస్త్రముందలి ఆహారపానీయ నియమాలు అనే వాటి చాయ యొక్క నిజ స్వరూపము**
**(The Shadow and the real Feastdays and law of food and Drink).**

- కొలొస్స (**Col**) 2:16 : కాబట్టి అన్నపాన విషయలోనైనను, పండుగ అశరాస్య విశ్రాంతి దినము అనువాటి విషయములోనైనను, మీకు తీర్పు తీర్చనెవనికి అవకాశమియ్యకుడి ఇవి రాబోవు వాటి చాయయే గాని నిజస్వరూపము క్రీస్తులో ఉన్నది.
- కొలస్స (**Col**) 2:17 : ఇవి రాబోవు వాటి చాయయే గాని నిజ స్వరూపము క్రీస్తులో ఉన్నది.

**పాత నిబందన యందలి గుడారము మరియు యాజకత్వము వాటి చాయ (The OT Tabernacle and priesthood are a shadow):**

○ (**Heb**)హెబ్రి 8:4: ధర్మశాస్త్ర ప్రకారము అర్పణలు అర్పించు వారున్నారు గనుక ఈయన భూమి మీద ఉన్న యెడల యాజకుడైయుండడు.
హెబ్రి (**Heb**)8:5 : మోషే గుడారము అమర్చబోయినపుడు కొండమీద నీకుచూపబడిన మాదిరి చొప్పన సమస్థము చేయుటకు జాగ్రత్త పడుము అని దేవుని చేత హెచ్చరింపబడిన ప్రకారము ఈ యాజకులు పరలోక సంబంధమగు వస్తువుల చాయా రూపకమైన గుడారమునందు సేవ చేయుదురు.

**దైవిక సమాంతరాలు**
**(Devine paralells)**
**దేవుని యొక్క రక్షణ ప్రణాళిక**
**(God's plan of salvaton)**
**వాటి చాయ - నిజ స్వరూపము**
**(The shadow and the real)**

పస్కా గొర్రె పిల్ల **(Passover lamb) >** రక్త ప్రోక్షణ వలన రక్షణ ఇశ్రాయేలీయులు తప్పని సరిగా వారి ద్వారా బందముల పైన గొర్రె పిల్ల రక్షమును వ్రాసుకొనవలయును. వారి ద్వార బందములపై గొర్రె పిల్ల రక్తపు మరకలను చూచినపుడు, సంహారపు దూత వారికి ఏ హానియు చేయదు.



* ఎర్ర సముద్రము గుండా నడచుట > శత్రువు నాశనమగుట.
* హోరేబు పర్వతము > దేవుని ధర్మశాస్త్రమును పొందుట. హోరేబు అనగా ఎడారి అనగా విచారము లేక వ్యాకులము.

**దేవుని చిత్తము (God's Will)**

* ఆ నీడ - గతించిపోయింది.
  ఐగుప్తులో ఇశ్రాయేలీయులకు:
  ఎ. విడుదల - బానిసత్వము నుండి
  బి. ఆశీర్వాదము - కానానుకు జయప్రవేశము.
* నిజ స్వరూపము - ఈ దినాన;
  ఎ. విడుదల - పాపమనే బానిసత్వము నుండి
  బి. ఆశీర్వాదాలు - లోకమును జయించుట.

**ఈ దినమునకై - దేవుని రక్షణ ప్రణాళిక**
**(God's plan of Salvation - Then and today)**
**చాయ - దాని నిజ స్వరూపము**
**(The shadow - and the real):**

* గొర్రె పిల్లయైన యేసుక్రీస్తు - ఆయన సిలువపై తన రక్తమును చిందించెను.
* మనము పాపము నుండి వేరు చేయబడి రక్షింపబడుటకు గాను, పాపముల విషయమై దేవుని యెదుట పశ్చాత్తాపపడి అవిదేయతలన్నింటిని తప్పక ఒప్పకొనవలయును.
  మన: పూర్వకమైన పశ్చాత్తాపము ఆత్మకార్యములకు దోహదపడుతుంది.
* యేసుక్రీస్తు పాతిపెట్టబడియుండెను.
* మనము కూడా యేసుక్రీస్తు నామములో పాతిపెట్టబడవలెను. అనగా బాప్తిస్మమును పొందవలెను.
* యేసు నామములో బాప్తిస్మము వలన రక్షణ పొందుదము.
  (అపో ॥ కా 2:38, 4:12, 8,16).
* యేసు మృతులలో నుండి పునరుత్థానుడయ్యెను. దేవుని ఆత్మను క్రుమ్మరించెను.

*	ఆత్మీయ మరణము నుండి పునరుత్థానులైన అనుభవము కలిగియున్న ట్లయితే, నూతన జీవమును పొందుదుము. బాప్తిస్మమును పొందినపుడు పరిశుద్ధాత్మనే వరమును పొందుదురు. ఆత్మ మూలముగా నీటి మూలముగా (నీటి బాప్తిస్మము, ఆత్మ బాప్తిస్మము) జన్మించుటకు క్రొత్తగా తిరిగి జన్మించడమై యున్నది. (యోహాను 3:3-6).

## 4 - మెట్లు ( 4 Steps )

*	1. ఐగుప్తును దాటుట - అద్భుతమైన విడుదల.

**-యేసుక్రీస్తు లోకమునుండి అద్భుతముగా మనకు విడుదల కలుగ జేయుట-**

*	2. సముద్రము గుండా దేవుని పర్వతమైన హోరేబునకు ప్రయాణం అక్కడ దేవుని ధర్మశాస్త్రమును పొందుట - తిరిగి జన్మించిన అనుభవము.

*	3. 40 సం॥రాలు అరణ్యములో యాత్ర - ఆకాలములో దేవున్ని అనుమానించిన వారు, అవిశ్వాసులైన వారు, దేవునిపై తిరుగుబాటు చేసినవారు అరణ్యములో రాలిపోయింది.

-	**కావున తిరిగి జన్మించిన అనుభవములతో దేవుని యందు కొనసాగ వలయును - అంతము వరకు సహించు వాడెవడో వాడే రక్షింపబడును.**

*	4. వాగ్ధాన దేశమునకు జయప్రవేశము.

-	**పరమ కానాను అనే వాగ్ధాన దేశ జయప్రవేశము కొరకు మనము ఆత్మీయ పోరాటములో గెలుపొందవలసిన వారమైయున్నాము. ప్రస్తుతము మనము ప్రయాణములో వున్నాము!!**

## దేవుని యొక్క 4 వాగ్ధానాలు
### ( 4 Promises of God)
### 1. అబ్రహామునకు (To Abraham)

*	ఆది 15 : 18 : ఆదినమందే యెహోవా - ఐగుప్తునది మొదలుకొని గొప్ప నదియైన యూఫ్రటీసునది వరకు ఈ దేశమును అనగా

*	ఆది 15 : 19 : కేనీయులను కనిజ్జీయులను కద్మోనియులను

*	ఆది 15 : 20 : హిత్తీయులను, పెరిజ్జీయులను, రెఫాయీయులను



*	ఆది 15 : 21 : అమోరీయులను, కనానీయులను గిర్గాషీయులను యెబూషీయులను నీసంతానమునకిచ్చి యున్నానని అబ్రహాముతో నిబంధన చేసెను.

### 2. మోషేకు (To Moses)

*	నిర్గమ 3:8 కాబట్టి ఐగుప్తీయుల చేతిలో నుండి వారిని విడిపించుటకు, ఆ దేశములో నుండి విశాలమైన మంచి దేశమునకు, అనగా కనానీయులకు హిత్తీయులకు, అమోరీయులకు పెరిజ్జీయులకు హివ్వీయులకు యెబూషీయులకు, నివాసస్థానమైన పాలు, తేనెలు ప్రవహించు దేశమునకు నడిపించుటకును దిగివచ్చి యున్నాను.

### 3. యెహోషువాకు (To Joshua)

*	యెహోషువా 3:10,11 వారితో యిట్లనెను - సర్వలోక నాధుని నిబంధన మందసము మీకు ముందుగా యోర్దానును దాటబోవుచున్నది గనుక! జీవము గల దేవుడు మీ మధ్యనున్నాడనియు, ఆయన నిశ్చయముగా మీ యెదుట నుండి 1) కనానీయులను, 2) హిత్తీయులను 3) హివ్వీయులను, 4) పెరిజ్జీయులను, 5) గెర్గెషీయులను, 6) అమోరీయులను, 7) యెబూషీయులను, వెళ్ల గొట్టుననియు దీని వలన మీరు తెలిసికొందురు.

*	7 దేశాలు (దేశాల వారిని).

### 4. దేవుని ప్రజలకు దేవుని వాగ్ధానాలు
### (God's Promises to His People)

**మత్తయి 16:18** : మరియు నీవు పేతురు; ఈ బండ మీద నా సంఘమును కట్టుదును, పాతాళలోక ద్వారములు దాని యెదుట నిలువ నేరవని నేను నీతో చెప్పుచున్నాను.

**మత్తయి 28:18** : అయితే యేసు వారి యొద్దకు వచ్చి పరలోక మందును భూమి మీదను నాకు సర్వాధికారము ఇయ్యబడియున్నది.

## మనకు దేవుని వాగ్దానాలు
## (God's Promises to us)

* **మత్తయి 16:15** : మీరైతే నేనెవడని చెప్పుకొనుచున్నారని వారినడిగెను.

* **మత్తయి 16:16** : అందుకు సీమోను పేతురు - నీవు సజీవుడవగు దేవుని కుమారుడైన క్రీస్తువని చెప్పెను.

* **మత్తయి 16:17** : అందుకు యేసు - సీమోను బర్యోనా, నీవు ధన్యుడవు, పరలోకమందున్న నా తండ్రీ ఈ సంగతి నీకు బయలు పరిచెనే గాని నరులు నీకు బయలు పరచలేదు.

* **మత్తయి 16:18** : మరియు నీవు పేతురువు, ఈ బండమీద నా సంఘమును కట్టుదును, పాతాళలోక ద్వారములు దాని యెదుట నిలువనేరవని నీతో చెప్పుచున్నాను.

* ఇదిగో అంతము వరకు నేను మీతో ఉన్నాను.

## ఐగుప్తు అనే లోకమునుండి బయటకు వచ్చుట
## (To come out from Egypt)

* ఐగుప్తు దేశమును శిక్షించుటకు దేవుడు అనేక అద్భుతాలు జరిగించెను.

* సిలువ కార్యము ద్వారా ఈ లోకాధికారి కార్యాలను నాశనము చేసెను.

* వారి (ఇశ్రాయేలీయుల) అరణ్య యాత్రలో ఎర్రసముద్రము నుండి రక్తము చేత రక్షింపబడిరి. వారు. ఎర్ర సముద్రములో బాప్తిస్మము పొంది యుండిరి అనగా ఎర్ర సముద్రముట బాప్తిస్మమునకు గుర్తు.

* మన ఆత్మీయ యాత్రలో మారు మనస్సు పొందిన తరువాత తప్పని సరిగా నీటి బాప్తిస్మమును తీసుకొనవలెను..

* ఆ ఎర్ర సముద్రము ఐగుప్తులో రాజ్య సంస్థానములోనిది.

* ఐగుప్తునకు మిద్యాను దేశానికి సరిహద్దు ఆ ఎర్ర సముద్రము.

* మనకు సిలువ సరిహద్దుగా ఉండి యున్నది..

* ఒక వ్యక్తి పాపముల విషయమై పశ్చాత్తాప పడితే సరిపోదు, పాపపు సరిహద్దైన సిలువను దాటవలసియున్నది, అదెలాగనగా యేసునామములో నీటిలో ముంచబడడము ద్వారా (నీటి బాప్తిస్మము).



## నీటి గుండా వెళ్ళుట
## (Going through the water)

* 15 కి.మీ విస్తీర్ణము గల సముద్రము గుండా మోషే యూదా జాతి నాటిని సురక్షితముగా నడిపించెను. వారిని వెంబడించుచున్న ఫరో సైన్యము సమూలంగా సముద్రములో నాశనము చేయబడిరి.

* అలాగుననే నీటి బాప్తిస్మము ద్వారా యేసును వెంబడించుటకు మన పాపముల విషయమై నీటిలో గుండా వెళ్ళవలసిన వారైయున్నారు. అట్టి వారందరి పాపములన్ని సమూలంగా తొలగించబడును.

## దేవుని పర్వతం
## (The Mount of God):

ఐగుప్తునుండి ఆ గొప్ప విడుదల అనంతరము 50 కి.మీ నడిచిన తరువాత వారు దేవుని పర్వతమునకు చేరిరి. 50 వ దినాన శిష్యులు పరిశుద్ధాత్మ క్రుమ్మరింపును పొందిరి.

**హోరేబు పర్వత శిఖరబాగము - సీనాయికొండ (Top of mount Horeb - Mount Sinai) మిద్యాను ప్రాంతములోని జబల్-అల్-లాజ్ (Jabal al - Lawz in the Land of midian)**

**అక్కడ మోషే ద్వారా ధర్మశాస్త్రము ఇయ్యబడుట అది 50 వ దినం - అనగా పెంతెకోస్తుదినం.**

* రాతి పలకలపై చెక్కబడిన పది ఆజ్ఞలను వారు మోషే ద్వారా పొందియుండిరి.

* పరిశుద్ధాత్మ బాప్తిస్మము పొందిన పిదప పరిశుద్ధాత్మ చేత మన హృదయంపై దేవుడు వ్రాసి యుండిన దానిని మనము కలిగియున్నాము. అనగా దేవుడు మన హృదయమనే పలక మీద ఆయన తన ఆజ్ఞలు వ్రాసి యుంచెను. అందుకు ఋజువుగా మనము అన్యబాషలు మాట్లాడడము.

* ప్రస్తుతము మనము నీతి మూలంగా ఆత్మ మూలంగా తిరిగి జన్మించిన వారము. *

* దేవుడు వారికి (ఇశ్రాయేలీయులకు) వాగ్దానముగా చూపించిన దేశము వారిలో అనేక మంది చేరుకొనలేకపోయిరి.

* మనము కూడా ఇంకా దేశమును చేరుకొనలేదు, అందుకు గాను ప్రయాణములో ఉన్నాము.
* ఆ వాగ్ధానము షరతులతో కూడినది అదేమనగా దేవుని యందు విశ్వాసముంచి నమ్మకంగా ముందుకు కొనసాగుట.
* ఆత్మ సంబంధమైన నడవడితో దానిని నేర్చుకొనవలసిన వారమై యున్నాము. అది శరీర సంబంధమైనది కాదు.

## 40 సం॥ల అరణ్యయాత్ర, ఎందుకు?
## (40 years of wandering, why ?).

* యెహోషువా ఆ దేశమును వేగిచూచుటకు పంపిన 12 మంది వేగుల వారు తప్పడు సమాచారమును ఇచ్చారు. ఎక్కువ మంది దేవుని వాగ్ధానాలను, ఆయన సామర్థ్యమును అనుమానించిరి. అలాంటి వారినందరిని దేవుడు ఆ 40 సం॥రాల వారి అరణ్యయాత్రలో, అరణ్యములోనే చనిపోయేటట్లు చేశాడు. వారి అనుమానాలే వారి సుదీర్ఘ అరణ్య యాత్రకు కారణమైంది.
* మనము కూడా తిరిగి జన్మించిన వారమై నీటిగుండా దేవుని పర్వతమునకు నడిపించబడుచున్నాము. అవిశ్వాసలమై, దేవుని మాట యందు లక్ష్యముంచక శరీరానుసారంగా నడుచుకొన్నట్లయితే లోకమనే ఈ అరణ్యములో తప్పక ఆత్మీయముగా చనిపోదుము. విశ్వాసము వలన మాత్రమే ఆయన వాగ్ధానము స్వతంత్రించుకొనగలము.

**పరిహారం - మనము చేయవలసినది ఏమిటి - మారుమనస్సు మరియు సమర్పణ**

**(The Remedy - What we do - Repentance and Dedication)**

మారు మనస్సు, సమర్పణ విజయానికి దోహదపడతాయి. **(Repentance and Dedication brings victory)**
* సంఖ్యా 21:2 :- ఇశ్రాయేలీయులు యెహోవాకు మ్రొక్కుకొని - నీవు మా చేతికి ఈ జనమును బొత్తిగా అప్పగించిన యెడల మేము వారి పట్టణములను నీ పేరట నిర్మూలము చేసెదమనిరి.



* సంఖ్యా 21:3 :- యెహోవా ఇశ్రాయేలీయుల మాట ఆలకించి అకనానీయులను అప్పగింపగా ఇశ్రాయేలీయులు వారిని వారి పట్టణములను నిర్మూలము చేసిరి. అందువలన ఆ చోటికి 'హోర్మా' అను పేరు పెట్టబడెను.
* దేవునికి సమర్పణ మరియు అపవాది కార్యములను నిర్మూలించుట.

## కనానీయులపై విజయము
## (Victory over the Canaanites)

* **I (John)** యోహాను 5:4 దేవుని మూలముగా పుట్టిన వారందురు ను లోకమును జయించుదురు, లోకమును జయించిన విజయము మన విశ్వాసమే.
* **I** దెస్స 4:7 పరిశుద్ధులగుటకే దేవుడు మనలను పిలిచెను గాని అపవిత్రులుగా ఉండుటకు పిలువలేదు.
* హెబ్రి **(Heb)** 12:14 అందరితో సమాధానము పరిశుద్ధతయు కలిగియుండుటకు ప్రయత్నించండి. పరిశుద్ధత లేకుండ ఎవడును ప్రభువును చూడడు.

## 1. కనాను దేశమును జయించుట
**(Conquering the Land of Canaan)**

**లోకము ఆత్మచేత మాత్రమే నడిపించబడుట**

**(World only by walking in the Spirit)**

* ఇశ్రాయేలీయులకు దేవుడు కనానుపై జయమును అనుగ్రించి యున్నాడు. కావున సంఘము కూడా సువార్తను సమస్థ దేశాలకు తీసుకొని వెళ్ళవలయును.
* ప్రతి పట్టణము మరియు గ్రామాలలోని వారికి సువార్త సందేశము అందించబడాలి. ప్రతి ఒక్కరు దేవుని యొక్క రక్షణ ప్రణాళికను తెలుసు కోవాలి. ఆ బాధ్యత మనపై ఉంది. దేవుని సువార్తను ఉచితంగా అందించ వలసిన వారమై యున్నాము. భవిష్యత్ లోకము (పరలోకం) దేవుని పిల్లలకు ఇయ్యబడిన దేవుని వాగ్ధానం.

* **అపో॥కా 19:10 :** రెండేండ్ల వరకు ఈలాగు జరిగెను గనుక యూదులేమి, గ్రీసు దేశస్తులేమి ఆసియాలో కాపురమున్న వారందరును ప్రభువు వాక్యమును వినిరి.
* యొర్దాను నదిని సమీపించువరకు అరణ్యములో గుండా దేవునితో నడిచి పోవుటలో బాగంగా తప్పక ముందుకు కొనసాగవలయును.
* హేయమైన శరీర కార్యములకు లొంగి, శరీరాను సారంగా నడువక ఆత్మానుసారంగా నడుచుకొనవలయును.
* శరీరకార్యాన్ని ప్రక్కకు నెట్టి యొర్దాను దాటవలయును.
* అలా నడుచుకొన్నప్పడు, నీవు దేవుని వాగ్దానములకు అర్హత కలిగియుందువు.
* అప్పటి వరకు అనేక యుద్ధాలు చేయవలసియున్నది.

**వాగ్ధాన దేశ జయప్రదేశము**

**(Conguening the Promised Land)**

* **యెహోషువా 1:2 :** కాబట్టి నీవు లేచి నీవును ఈ జనులందరును ఈ యొర్దాను నది దాటి నేను ఇశ్రాయేలీయులకిచ్చుచున్న దేశమునకు వెళ్ళుడి.
* **యెహోషువా 1:3 :** నేను మోషేతో చెప్పినట్లు మీరు అడుగు పెట్టు ప్రతి స్థలమును మీకిచ్చుచున్నాను.

**యొర్దాను నది - (Jordan Rivar)**

* వారు యొర్దాను నదికి సమీపించారు, అది వారి ఆశయమైయున్నది, అది వాగ్దాన దేశమునకు మరియు అరణ్యమునకు మధ్య ఉన్న సరిహద్దు.
* వారు మరలా వేగుల వారిని పంపారు. 40 సం॥రాల క్రితం ఎక్కువ మంది దేవుని వాగ్ధానము మరియు సామర్థ్యమునందు అవిశ్వాసముంచి తప్పడు నివేదికను ఇచ్చారు, అయితే ఇప్పడు విశ్వాసముంచారు.
* అవిశ్వాసము వారి 40 సం॥రాల అరోయాత్రకు మరియు వారి మరణానికి కారణమైంది.



* తిరుగుబాటుదారులు, అవిశ్వాసులు మృతినొందిరి. మనము ఆత్మ నందలి విశ్వాసము వలన యొర్దానును దాటి గలము.
* నిర్గమ 23:23 ఎట్లనగా నా దూత నీకు ముందుగా వెళ్ళుచు, అమోరీయులు, హిత్తీయులు, పెరిజ్జీయులు, కనానీయులు, హివ్వీయులు, యెబూసీ యులను వారున్న చోటుకు నిన్ను రప్పించును, నేను వారిని సంహరించెదను.
* నిర్గమ 23:24 : వారి దేవతలకు సాగిలపడకూడదు, వాటిని పూజింప కూడదు, వారి క్రియలవంటి క్రియలను చేయక వారిని తప్పక నిర్మూలము చేసి, వారి విగ్రహములను బొత్తిగా పగులగొట్టవలెను.

**మనకు దేవుని ఆజ్ఞ; లోకమనే కనానును ఎదుర్కొనుట**

**(God's Commandments; Overcome the world cannan)**

* 1 యోహాను 2:15 : ఈ లోకమునైనను లోకములో ఉన్నవాటినైనను ప్రేమింపకుడి, ఎవడైనను, లోకమును ప్రేమించిన యెడల దేవుని ప్రేమ వానిలో ఉండదు.
* యాకోబు 4:4 : వ్యభిచారిణులారా, ఈ లోక స్నేహము దేవునితో వైరమని మీరెరుగరా కాబట్టి ఎవడు ఈ లోకముతో స్నేహము చేయగోరునో వాడు దేవునికి శత్రువగును.

**7 దేశాల పేర్లు (Names of 7 Nations)**

యెహోషువా 3:10,11: వారితో యిట్లనెను - సర్వలోకనాధుని నిబంధన మందసం మీకు ముందుగా యొర్దానును దాటబోవుచున్నది. గనుక జీవము గల దేవుడు మీ మధ్యనున్నాడనియు, నీయన నిశ్చయముగా మీ యెదుటనుండి.

* కనానీయులను
* హిత్తీయులను
* హివ్వీయులను
* పెరిజ్జీయులను
* గెర్గాషీయులను
* అమ్మోరీయులను
* యెబూషీయులను

వెళ్ల గొట్టుననియు దీని వలన మీరు తెలిసికొందురు.

## కనాను భూమి - లోకములో నిజమైన ఆత్మ
## (The Land of Canaan - The Real spirit in world)

- శరీరము : శక్తివంతమైన యోధులు మరియు బలహీనుల చేత పరి పాలింపబడే ప్రాంతము.
- ఈ దినాల్లో శక్తివంతమైన మరియు బలహీనమైన ఆత్మలు ఉన్నాయి.
- వారు పట్టణాల్లో, నగరాల్లో, కొండలలో మరియు శిఖరాలపై నివశించారు.
- అనేక శతాబ్దాలు జీవించారు మరియు పరిపాలించారు.
- దేవుని ఆజ్ఞ :- వారిని నిర్మూలనము చేయుము, వారి దేవతలను ఏడ గొట్టుము. మరియు వారి నుండి వేరగుట.
- కనాను (canaan) అనగా (trader) వర్తకుడు అని అర్థం.
- ఇతను (కనాను) హాము కుమారుడు.
- ఈ పేరునకు అర్థము వర్తకము, ఇతనిది లోకసంబంధమైన మనస్థత్వము, సంపాదన కొరకు ప్రాకులాడడము. వీరు వివిధ రకాలైన రాజ్యాలను, దేశాలను కలిగియుండిరి. అంటి వారైనప్పటికి వారు బలహీనులు.
- ప్రస్తుతము కొరకు జీవించేవారు, వారికి దేవుని భయములేదు.
- వారు పాప సంబంధమైన స్వభావాన్ని కలిగినవారు ఎందుకనగా వారి తండ్రి గారు పాపస్వభావము గలవాడు.

(ఈ క్రింది వచనాలను ధ్యానించండి. ఆది 9:22,25)

## అనుగుణ్యమైన విజయము
## (Consistent Victory)

- కనానీయులను తప్పక జయించాలి.
- అలా జరగకపోతే వారు తిరిగి బలాన్ని కూడగట్టుకొని పదే పదే యుద్ధము చేసే, మరియు ఆ మీదట వారొక్కరే విజేతలుగా నిలబడే ప్రమాదము వుంది.
- ఈ లోకములోని ప్రతిది అంతమగున్ను అనగా మన జీవితాలు, కుటుంబాలు, గృహాలు మొదలగునవి.స
- మానవ సిద్ధాంతాలతో సంప్రదాయలతో మనం రాజీపడకూడదు, ఈ లోకము మరియు అందలి సిద్ధాంతాలన్నియు లయమగును. గలతీ 1:8 ద్యానము చేయండి.



## ఈ లోకము నిజమైనదా
## (In the real world)

- వారు శరీరమునకు వ్యతిరేకంగా ఇనుప కత్తులతో పోరాడిరి.
- ఆత్మలకు వ్యతిరేకంగా దేవుని వాక్యము మరియు దేవుని ఆత్మతో మనము పోరాడవలయును.
- వారు వివిదములైన సవాళ్లను కలిగియుండిరి. మరి మనము
- దేవుడు వారితో యుండెను - ఆయన మనతో కూడా ఉన్నాడు.
- వారు దేవుని యందు విశ్వాసము కలిగియుండు అవసరత గలవారై యుండిరి. మరి మనము.

## లోకవరమైన పద్ధతి - కనాను దేశాలు
## (World System - Kanaanite Nations)

- 2 కొరింటీ 10:3 : మేము శరీరధారులమై నడుచుకొనుచున్నను శరీర ప్రకారము యుద్ధము చేయుము.
- 2 కొరింటీ 10:4 : మా యుద్ధోపకరణములు శరీర సంబంధమైనవి కావు గాని, దేవుని యెదుట దుర్గములను పడద్రోయ జాలినంత బలము గలవై యున్నవి.
- 2 కొరింటీ 10:5 : మేము వితర్కములను, దేవుని గూర్చిన జ్ఞానమును అడ్డగించు ప్రతి ఆటంకమును పడద్రోసి, ప్రతి ఆలోచనను క్రీస్తుకు లోబడునట్లు చెరపట్టియున్నాము.
- 1 యోహాను 3:8 : అపవాది మొదటి నుండి పాపము చేయుచున్నాడు గనుక పాపము చేయువాడు అపవాది సంబంది అపవాది యొక్క క్రియలను లయపరుచుటకే దేవుని కుమారుడు ప్రత్యక్షమాయెను.
- ఈ లోక సంబంధమైన ఆత్మ దేవునికి శత్రువు, మరియు అది మనకు కూడా శత్రువైయున్నది. ఈ లోకములోని దురాత్మలకు నీవు శత్రువని గుర్తించుకొనుము. ఈలోక వ్యతిరేకత యేసు సిలువకు కారణమాయెను.
- సమస్థ విగ్రహారాధన వాటి యొక్క మహిమలు అద్వితీయ సత్యదేవునికి వ్యతిరేకము.

## 2. హిత్తీయుల దేశము
## (The nation of Hittites)

- ○ హిత్తీయులు అనే మాట యొక్క అర్థము భయపడుట, వణకుట మరియు నిలుపుట.

**వారి గురి : మానవ చిత్తమునకు భయపడునట్లు చేయుట.**

- ○ హిత్తీయులు బలమైనవారు మరియు గంజి త్రాగువారు.
- ○ ఈ ఆత్మలు బలమైనవి మరియు యుద్ధము ఎలా చేయవలెనో ఎరిగినవి.

**వారు నిన్ను పడగొట్టి పాలన చేయకోరువారు.**

- ○ హిత్తీయులు బలమైనవారు మరియు గంజి త్రాగువారు.
- ○ ఈ ఆత్మలు బలమైనవి మరియు యుద్ధము ఎలా చేయవలెనో ఎరిగినవి.

వారు నిన్ను పడగొట్టి పాలన చేయకోరువారు.

వారు భయమునకు మరియు బాధకు కారణమైరి

- ○ భయము కలిగించడము వలన శత్రువుల మనోభావాల్ని దెబ్బకొట్టేవారు.
- ○ వారి మోసపూరిత వైఖరి, వారి బంధీఖానకు కారణమాయెను.
- ○ పరిపూర్ణమైన ప్రేమతో, దేవుని యందు విశ్వాసము వలన ఆయన (దేవుని) నామములో అట్టి వైఖరి గలవారినందరిని జయించవచ్చు.

## ప్రజానీకానికి యెహోషువా వాక్కులు
## (Joshua's words to the people)

సంఖ్యా 14:9:- మెట్టుకు మీరు యెహోవా మీరు యెహోవా మీద తిరుగబడకుడి, ఆ దేశ ప్రజలకు భయపడకుడి, వారు మనకు ఆహారమగుదురు, వారి నీడ వారి మీద నుండి తొలిగిపోయెను. యెహోవా మనకు తోడైయున్నాడు, వారికి భయపడకుడి, ఆ సర్వసమాజము వారిని రాళ్లతో కొట్టి చంపవలెను.

- ○ 40 సం॥రాల తరువాత యెహోషువా మరల అదే విషయాలను చెప్పెను.
- ○ యెహోషువా 10:25: అప్పడు యెహోషువా వారితో మీరు భయపడకుడి జడియకుడి ధృడత్వము వహించి ధైర్యముగా నుండుడి, మీరు ఎవరితో యుద్ధము చేయుదురో ఆ శత్రువుల కందరికి యెహోవా వీరికి చేసినట్టు చేయుననెను.



## ఆత్మీయ శత్రువునకు భయపడవద్దు
## (Don't fear the Spirit enemy)

- * మత్తయి 8:16,17: సాయంకాలమైనపుడు జనులు దయ్యములు పట్టిన అనేకులను ఆయన యొద్దకు తీసుకొని వచ్చిరి. ఆయన మాట వలన దయ్యముల వెళ్లగొట్టి రోగులనెల్లను స్వస్థపరిచెను.
- * మత్తయి 10:8: రోగులను స్వస్థపరుచుడి చనిపోయిన వారినిలేపుడి, కుష్టు రోగులను శుద్ధులనుగా చేయుడి, దయ్యములను వెళ్లగొట్టుడి ఉచితముగా పొందితిరి, ఉచితముగా నియ్యుడి.

**మనకు దేవుని వాక్యము : (God's word to us):**

- * లూకా 1:50: ఆయనకు భయపడు వారి మీద ఆయన కనికరము తరతరములుండును.
- * 1 యోహాను 4:18: ప్రేమతో భయముండదు, అంతేకాదు పరిపూర్ణ ప్రేమ భయమును వెళ్లగొట్టును, భయము దండనతో కూడినది, భయపడువాడు ప్రేమయందు పరిపూర్ణము చేయబడిన వాడుకాడు.

## దేవుని వాక్యము మరియు దేవుని ఆత్మ వలన ప్రతి భయమును మరియు బాధను జయించగలము: (Every fear and worry can be conquered by the spirit and word of God)

- * ఎందుకనగా పరిశుద్ధాత్మ సన్నిధి మనలో వుంది, ఆయన నామము మనకియ్యబడింది. అది అన్ని నామముల కన్నమిన్నయైన నామము ఆ నామము ముందు ఏ శక్తి నిలబడలేదు. మరియు మనము దేవుని సంబంధులము.
- * I యోహాను 4:4: చిన్న పిల్లలారా, మీరు దేవుని సంబంధులు మీలో ఉన్న వాడు లోకములో ఉన్నవానికంటే గొప్ప వాడు గనుక మీరు వారిని జయించి యున్నారు.
- * మనము ఆయన వాగ్ధానపు పిల్లలము, ఆయన నామమందలి ప్రజలము. ఈ విషయాన్ని నీవు నమ్ముచున్నావా?

* I పేతురు 5:7-9; ఆయన మిమ్మును గూర్చి చింతించుచున్నాడు గనుక మీ చింత యావత్తు ఆయన మీద వేయుడి, నిబ్బరమైన బుద్ధిగలవారై మెలకువగా ఉండుడి, మీ విరోధియైన అపవాది గర్జించు సింహము వలె ఎవరిని మ్రింగుదునా అని వెదకుచూ తిరుగుచున్నాడు. లోకమందున్న మీ సహోదరుల యందు ఈ విధమైన శ్రమలే నెరవేరుచున్నవని యెరిగి, విశ్వాసమందు స్థిరులై వానిని ఎదిరించుడి.

### క్రీస్తు తన స్వాతంత్ర్యములోనికి మనలను పిలిచాడు
### (Christ called us into His Liberty)

* గలతీ 5:1: ఈ స్వాతంత్ర్యము అనుగ్రహించి, క్రీస్తుమనలను స్వతంత్రులనుగా చేసియున్నాడు. కాబట్టి మీరు స్థిరముగా నిలిచి మరల దాస్యమను కాడి క్రింద చిక్కుకొనకుడి.
* గలతీ 5:13 : సహోదరులారా మీరు స్వతంత్రులుగా ఉండుటకే పిలువబడితిరి. అయితే ఒక మాట, ఆ స్వాతంత్ర్యమును శారీరక క్రియలకు హేతువుచేసుకొనక ప్రేమగల వారై ఒకనికొకడు దాసులై యుండుడి.

### మీ అధికారాన్ని దుష్టునికి వ్యతిరేకంగా ఉపయోగించు
### (Use your Authority against Evil)

○ అపో ॥ కా 3:6 : అంతట పేతురు - వెండి బంగారములు నా యొద్ద లేవు గాని నాకు కలిగినదే నీకిచ్చుచున్నాను నజరేయుడైన యేసు క్రీస్తు నామమున నడువుమని చెప్పి వాని కుడి చెయ్యి పట్టుకొని లేవనెత్తెను.

○ అపో॥కా 16:18 : ఆమె ఈలాగు అనేక దినములు చేయుచుండెను. గనుక పౌలు వ్యాకులపడి దాని వైపు తిరిగి - నీవు ఈమెను వదిలి పొమ్మని యేసుక్రీస్తు నామము అజ్ఞాపించుచున్నానని ఆ దయ్యముతో చెప్పెను. వెంటనే అది ఆమెను వదలి పోయెను.

**ఇప్పటివరకు ఇశ్రాయేలీయులు జయించిన రెండు దేశాలను గురించి విన్నాము. అవి**

1. కనానీయులు - లోకము - క్రొత్తగా జన్మించడము వలన.
2. హిత్తీయులు - భయము, వణకు మరియు నిలుపుట.
3. వారు (ఇశ్రాయేలీయులు) ప్రతి యుద్ధము చాలా చాలా సులువుగా చేసి ఆ దేశాలను జయించిరి.



### 3. దేశము - హివ్వీయులు
### (The Nation of Hevites)

**దుర్నీతి Immorality - చెరువు Corrupt - దుష్టుడు Evil**

**ఆత్మచేత నడిపింపబడినపుడు మాత్రమే మనము జయశాలులము కాగలము (We can only be victorious if we walk by spirit):**

○ దేవుడు హెబ్రీయులకు ఆయన ధర్మశాస్త్రాన్ని ఇచ్చాడు గనుక వారు సరియైన మార్గమును తెలుసుకొనగలిగిరి.

○ దేవుడు మనకు తన వాక్యమునునుగ్రహించాడు మనము తప్పక దానిని ధ్యానించవలసినవుంది, ఆత్మచేత నడిపింపబడినపుడు మాత్రమే జయప్రదంగా ఉండగలము.

○ లేవి 20:7 : కావున మిమ్మును మీరు పరిశుద్ధపరచుకొని పరిశుద్ధులై యుండుడి. నేను మీ దేవుడైన యెహోవాను.

○ 1 కొరింథీ 3:17:- ఎవడైనను దేవుని ఆలయమును పాడు చేసిన యెడల దేవుడు వానిని పాడు చేయును.
దేవుని ఆలయము పరిశుద్ధమై యున్నది. మీరు ఆ ఆలయమైయున్నారు.

### హివ్వీయులు: దుర్నీతి - చెరువు - దుష్టుడు
### (The Hevites: Immoral - Corrupt -Evil)

○ వారు వారి యొక్క స్వనియమాల ప్రకారంగా నడుచుకొనిరి, వారికి దేవుడు లేడు.

○ ఈ విదుంగా ఈ దినాల్లో కూడా అనేకమంది కొనసాగుచున్నారు.

○ లేవి 18:27,28 కాబట్టి ఆ దేశము మీ కంటే ముందుగా నున్న ప్రజలను వెళ్లగ్రక్కి వేయకుండునట్లు మీరు అనగా మీ స్వదేశియే గాని మీలో నివశించు పరదేశియే గాని యీ హేయక్రియలన్నిటిలో దేనిని చేయక, యీ నా కట్టడలను విధులను ఆచరించపవలెను.

○ లేవి 18:29: ఎవరును అట్టి హేయక్రియలలో దేనినైనను చేయుదురో వారు ప్రజలలోనుండి కొట్టి వేయయబడుదురు.

○ దేవుడు ఇశ్రాయేలీయులకిచ్చిన నీతి సూత్రాల నియమావళి ఈనాటి సంఘానికి కూడా ఇవ్వబడిందని గ్రహించాలి. ఎందుకని? మనము దేవుని కొరకు ప్రత్యేకింపబడిన వారమై యున్నాము గనుక.

- లేవి 18:24: వీటిలో దేని వలనను అపవిత్రతను కలుగజేసి కొనకూడదు. నేను మీ యెదుట నుండి వెళ్లగొట్టుచున్న జనములు వాటన్నిటి వలన అపవిత్రులైరి.
- రోమా 12:1: కాబట్టి సహోదరులారా, పరిశుద్ధమును దేవునికి అనుకూలమునైన సజీవ యాగముగా మీ శరీరములను ఆయనకు సమర్పించుకొనుడని దేవుని వాత్సల్యమును బట్టి మిమ్మును బతిమాలుకొనుచున్నాను. ఇట్టి సేవ మీకు యుక్తమైనది.

**హివ్వీయుల ఆత్మచేత బంధింపబడిన వారికి యేసుబోధ:-**

- మార్కు 7:21: లోపలినుండి అనగా మనుష్యుల హృదయములో నుండి దురాలోచనలను, జారత్వములను దొంగలతనములను
- మార్కు 7:22: నరహత్యలును, వ్యభిచారములను, లోభములును, చెడుతనమును, కృత్రిమమును, కామ వికారమును, మత్సరమును, దేవదూషణయు, అహంభావమును వచ్చును.
- మార్కు 7:23 : ఈ చెడ్డవన్నియు లోపలినుండియే బయలు వెళ్లి మనుష్యుని అపవిత్ర పరచునని ఆయన చెప్పెను.

**హివ్వీయుల లక్షణాలు (The Traits of Hevites)**
**వాటిని**
**12 విధములైన పేర్లతో చెప్పియుండెను.**
**(మార్కు 7:22)**

1. వ్యభిచారము **(Adultry)**
2. జారత్వము **(Fornication)**
3. హత్య **(Murder)**
4. దొంగతనములు **(Thefts)**
5. లోభములు **(Covetousness)**
6. మోసము **(Deceit)**
7. దుష్టత్వము **(Wickedness)**
8. కామవికారము **(Lasciviousness)**
9. మత్సరము (చెడ్డచూపు) **(Evil eye)**
10. దైవ దూషణ **(Blasphemy)**



11. దురాశ **(pride)**
12. అవివేకము **(foolishness)**

**వ్యభిచారము (Adultry)**

- మోషే ధర్మశాస్త్రము క్రింద - లేవి 20 :10 : ఏరుని భార్యతో వ్యభించిన వానికి అనగా పొరుగు వాని భార్యతో వ్యభచరించిన వానికిని, ఆ వ్యభిచారణికిని మరణశిక్ష విధింపవలెను.
- నూతన నిబంధనక్రింద - మత్తయి 5:27, 28 : వ్యభిచారము చేయవద్దని చెప్పబడిన మాట మీరు విన్నారు గదా, నేను మీతో చెప్పినదేమనగా ఒక స్త్రీని మోహపు చూపుతో చూచు ప్రతి వాడు అప్పడే తన హృదయమందు ఆమెతో వ్యభిచారము చేసినవాడగును.

**హివ్వీయుల దుర్నీతి - వారి ఆత్మీయ అపవిత్రత**
**(Immoral - Spiritual unclean of Hevites)**

- గలతీ 5:18 : మీరు ఆత్మచేత నడపింపబడిన యెడల ధర్మ శాస్త్రమునకు లోనైన వారు కారు.
- గలతీ 5:19 : శరీర కార్యములు స్పష్టమైయున్నవి, అవేవనగా జారత్వము, అపవిత్రత, కాముకత్వము.
- గలతీ 5:20 : విగ్రహారాధన, అభిచారము, ద్వేషములు, కలహము, మత్సరములు, క్రోధములు, కక్షలు.
- గలతీ 5:21 : భేదములు, విమతములు, అసూయలు, మత్తతలు, అల్లరితో కూడిన ఆట పాటలు మొదలైనవి వీటిని గూర్చి మునుపు నేను చెప్పిన ప్రకారము ఇట్టి వాటిని చేయువారు దేవుని రాజ్యమును స్వతంత్రించుకొనరని మీతో నిశ్చయముగా చెప్పచున్నాను.

- పరిశుద్ధాత్మ మనలను స్వతంత్రులనుగా చేయును, పాపమునకు వ్యతిరేకంగా దుష్టుని ఆధిపత్యాన్ని నిర్మూలము చేయుటకు పరిశుద్ధాత్మ మనకు దోహదపడుతుంది. కావుననే యెహోషువా వాటన్నింటిని అనగా దుష్టుని కార్యాలన్నిటిని నాశనము చేయగలిగాడు.

- హివ్వీయుల వంటి మోసపూరిత కార్యాలు చేయుటకు ముందుకు సాగవద్దు.
- దుష్టాత్మల నుండి నిన్ను నీవే పరిశుద్ధ పరుచుకొనుము. ప్రేమగలవారమై, పరిశుద్ధతతో ఆయన వాగ్ధాన నెరవేర్పుకొరకు గాను ఆయనకు దాసులమ గుదుము.
- యెహోషువా 9:1 : యొర్దాను అవతలనున్న మన్యములోను లోయలోను లెబానోను నెదుటి మహాసముద్ర తీరమందతటను ఉన్న హిత్తీయులు, అమోరీయులు, కనానీయులు, పెరిజ్జీయులు, యెబూసీయులు అనువారి రాజులందరూ జరిగిన దానిని వినినప్పుడు,
- యెహోషువా 9:2 : వారు యెహోషువా తాను ఇశ్రాయేలీయులతోను యుద్ధము చేయుటకు కూడి వచ్చిరి.
- నిన్ను నాశనము చేయుటకు శత్రువుల మధ్య తేడాలు లేవు, వారు గంభీరంగా ఉన్నారు.
- I కొరింథీ 6:9: అన్యాయస్తులు దేవుని రాజ్యమునకు వారసులు కానేరరని మీకు తెలియదా, మోసపోకుడి జారులైనను విగ్రహారిథికులైనను, వ్యభిచారులైనను. ఆడంగితనము గల వారైనను పురుషసంయోగులైనను
- I కొరింథీ 6:10: దొంగలైనను లోభులైనను, త్రాగుబోతులైనను దూషకులైనను, దోచుకొనువారైనను దేవుని రాజ్యమునకు వారసులు కానేరరు.
- I కొరింథీ 6:10: మీలో కొందరు అట్టివారైయుంటిరి గాని, ప్రభువైన యేసుక్రీస్తునామమునను మన దేవుని ఆత్మయందును మీరు కడుగబడి, పరిశుద్ధపరచబడినవారై నీతిమంతులుగా తీర్చబడితిరి.



## గిబియోనీయులు హివ్వీయుల దేశములో ఒక బాగమైయున్నారు
## (A part of the nation of the Hevites was the Tribe of the Gibeonites).

- హివ్వీయులలో ఒక ఒక బాగమైన గిబియోనీయులు 4 పట్టణాలకు సంబంధించిన వారైయున్నారు.
- యెహోషువా 9:17: ఇశ్రాయేలీయులు సాగి మూడవనాడు వారి పట్టణములకు వచ్చిరి, గిబియోను, కెఫీరా, బెయేరోతు, కిర్యత్యారీము అనునవి.

## హివ్వీయుల మోసపూరిత కుయుక్తులు
## (The Deceiving Tricks of the Hevites)

- హెబ్రీయులు విజయం వెంబడి విజయాన్ని పొందుతూ దేశాలను స్వాదీన పరుచుకొనుచున్నారని వినినపుడు వారు కొన్ని మోసపూరిత కుయుక్తితో నిండిన ప్రయత్నాలను ప్రారంభించిరి.
- యెహోషువా మరియు ఇశ్రాయేలీయుల పెద్దలతో నిబంధన చేసుకొనిరి.
- లోకముతో నిబంధన చేయవద్దు మరియు దానితో రాజీపడవద్దు. అపోస్తలుల బోధ మాత్రమే నీ ప్రాణమును కాపాడును.

## హివ్వీయుల కుయుక్తి
## (Slyness of the Hevites)

- 2 తిమోతి 3:4 : ద్రోహులు, మూర్ఖులు, గర్వాంధులు దేవుని కంటే సుఖానుభవము నెక్కువగా ప్రేమించువారు.
- 2 తిమోతి 3:5: పైకి భక్తిగల వారివలె ఉండి దాని శక్తిని ఆశ్రయించని వారైయుందురు. ఇట్టి వారికి విముఖడవైయుండును.
- శత్రువును చూచినపుడు, అది నేరుగా మనపైకి రాదు కాని, కొన్ని యుక్తులను ఉపయోగించి, మెల్లగా నీ యొద్దకు వచ్చి నీ జీవితములోనికి ప్రవేశించి, నిన్ను సంపూర్ణంగా తన స్వాధీనము లోనికి తీసుకొని నిన్ను సమూలంగా నాశనము చేస్తుంది. కావున అట్టి కుయుక్తులకు మోసపోయి భక్తి హీనుడవు కాకూడదు.

○ 2 తిమోతి 3:6 : పాపభరితములైన నానా విధములైన దురాశల వలన నడిపింపబడి, ఎల్లప్పుడును నేర్చుకొనుచున్నను సత్యవిషయమైన అనుభవ జ్ఞానము పొందలేని అవివేక స్త్రీల యొక్క యిండ్లలోనికి చొచ్చి వారిని చెరపట్టుకొని పోవు వారు వీరిలో చేరినవారు.

○ మిమ్మును పరిపాలించువాని వారు యెహోషువాతో చెప్పిరి (యెహోషువా 9).

○ అయితే దేవుడు ఇలా అన్నాడు, కుయుక్తులకు లొంగక, నీ మీద పాలన చేయడానికి ప్రయత్నించుచున్న పాపమును నాశనము చేయుము. అందులో సఫలీకృతుడవైనట్లయితే, సమస్తమును నీ ఆధీనమందుంచు కొని పాలించగలవు. నిలకడగా ఉండుము.

○ 2 కొరింథీ 11:13 ఏలయనగా అట్టివారు క్రీస్తు అపోస్తులులవేశము ధరించుకొనిన వారైయుండి, దొంగ అపోస్తులులును మోసగాండ్రగు పని వారునైయున్నారు.

○ 2 కొరింథీ 11:14 : ఇది ఆశ్చర్యము కాదు, సాతాను తానే వెలుగు దూత వేషమును ధరించుకొనుచున్నాను.

○ 2 కొరింథీ 11:15 : గనుక వారి పరిచారకులను నీతిపరిచారకుల వేషము ధరించుకొనుట గొప్ప సంగతి కాదు. వారి క్రియల చొప్పున వారికంతము కలుగును.

**జయింపబడిన మిగతా 4 దేశాలు**
**(4 More Nations to over come)**

○ 4. అమ్మోరీయులు - చేదు - తిరుగుబాటు - వదరుబోతు

○ 5. పెరిజ్జీయులు - సంచరించువారు

○ 6. గిర్గాషీయులు - అడుగుబాగమున నివశించువారు

○ 7. యెబూషీయులు - పాదముక్రింద త్రొక్కి వేయబడుట, పడద్రోయబడుట.

- వారు నివశించుచున్న స్థలములో యెరుషలేము ఒక బాగముగా ఉండెను, (దానిని) ఆ పట్టణాన్ని దావీదు ఆక్రమించుకొనక మునుపు. -



**4. అమ్మోరీయులపై యుద్ధము**
**(The battle against the Amorites)**

○ అమ్మోరీయుల అనగా : చేదు, తిరుగుబాటు, వదరుబోతు.

○ మనము ఎదుర్కొన్న యుద్ధాలలో అతి పెద్దదైన యుద్ధము చేదు అనుభవము మరియు తిరుగుబాటు తనముపై:

○ యెహోషువా 10:8: అప్పుడు యెహోవా వారికి భయపడకుము, నీ చేతికి వారిని అప్పగించి యున్నాను, వారిలో ఎవడును నీ యెదుట నిలువడు అని యెహోషువా తో సెలవియ్యగా.

○ **యెహోషువా 10:9 :** యెహోషువా గిల్గాలు నుండి ఆ రాత్రి అంతయు నడచి వారి మీద హఠాత్తుగా పడెను.

ఆత్మ సిద్దమే గాని శరీరము బలహీనమైయున్నది.
ప్రతిరాత్రి ప్రార్థన కూడికలో మరియు ధ్యానములో దేవుని నుండి గొప్పశక్తిని పొందగలము.

**యుద్ధము (The Battle)**

○ యెహోషువా 10:10 అప్పుడు యెహోవా ఇశ్రాయేలీయులు యెదుట వారిని కలవరపరచగా యెహోషువ గిబియోను యెదుట మహా ఘోరముగా వారిని హతము చేసెను. బేత్ హోరునకు పైకి పోవు మార్గమున అజేకావరకును మక్కేదా వరకును, యోధులు వారిని తరముచూ హతము చేయుచు వచ్చిరి.

○ అమ్మోరీయులపై యుద్ధము **(The Battle against Anorites)**

○ నీవు తప్పక వాటిని జయించవలెను. **(You must over come them)**

○ శత్రువు నిన్ను చేదు అనుభవములోనికి నడిపించుటకు ప్రయత్నంచేయును.

○ వింత పరిస్థితులు నీకు ఒక అనుభవముగా ఉండును.

○ **I** పేతురు 4:12: ప్రియులారా, మిమ్మును శోధించుటకు మీకు కలుగుచున్న అగ్ని వంటి మహాశ్రమలను గూర్చి మీకేదో యొక వింత సంబంవించునట్లు ఆశ్చర్య పడకుడి.

○ **I** పేతురు 4:13 : క్రీస్తు మహిమ బయలు పరచబడినప్పుడు మీరు మహానందముతో సంతోషించు నిమిత్తము, క్రీస్తు శ్రమలలో మీరు పాలివారై యున్నంతగా సంతోషించుడి.

## చేదు తనము
## (Bitterness)

- నిర్గమ 15:23 : మారా నీళ్ళు చేదయినవి గనుక వారు ఆ నీళ్ళు త్రాగలేకపోయిరి. అందువలన మారా అను పేరు కలిగెను.
- నిర్గమ 15:24 : ప్రజలు మేమేమి త్రాగుదమని మోషే మీద సణుగొనగా
- నిర్గమ 15:25: అతడు యెహోవాకు మొఱ్ఱపెట్టెను. అంతట యెహోవా ఒక చెట్టును చూపెను. అది నీళ్లలో వేసిన తరువాత నీళ్ళు మధుర మాయెను. అక్కడ ఆయన వారికి కట్టడను విధిని నిర్ణయించి, అక్కడ వారిని పరీక్షించెను.
- కొలొస్స : 3:19: భర్తలారా మీ భార్యలను ప్రేమించుడి వారిని నిష్టూర పెట్టకుడి.
- హెబ్రి 12:15 : మీలో ఎవడైనను దేవుని కృపను పొందకుండ తప్పిపోవునేమోననియు, చేదైన వేరు ఏదైనా మొలిచి కలవరపరుచుట వలన అనేకులు అపవిత్రులై పోవుదురేమో అని !
- చేదు అపవిత్రత పరుస్తుంది. కావున క్షమాపణ మరియు పశ్చాత్తాపము వలన మనము తప్పక చేదును జయించవలెను.
- యెహోషువా 10:11 : మరియు వారు ఇశ్రాయేలీయుల యెదుట నుండి బేత్ హోరునకు దిగిపోవు త్రోవను పారిపోవుచుండగా, వారు అజేకాకు వచ్చు వరకు యెహోవా ఆకాశము నుండి గొప్ప వడగండ్లను వారిమీద పడవేసెను. గనుక వారు దానిచేత చనిపోయిరి. ఇశ్రాయేలీయులు కత్తివాత చంపిన వారికంటే, ఆ వడగండ్ల చేత చచ్చినవారు ఎక్కువ అయిరి.
- చేదు గోడలు అవి ఎంత గొప్ప బలమైనవి అయినా దేవుడు తన ఉగ్రత చేత వాటిని పడగొట్టును. ప్రజల నుండి నీకు ఏదైనా చేదు అనుభవము.

## చేదుతనము - మొదటి ఉపద్రవము
## (Bitterness-First Attack)

(అకస్మాత్తుగా యోబు, అతని కుమారులు, కుమార్తెలు మరియు తన సమస్థము పైకి ఉపద్రవము వచ్చుట).

- యోబు 1:22 : ఈ సంగతులలో ఏ విషయమందును యోబు ఏ పాపమును చేయలేదు, దేవుడు అన్యాయము చేసెనని చెప్పలేదు. దుష్టుని కార్యాలకు నీ ప్రతిస్పందన ఎలా వుంది?



## రెండవ ఉపద్రవం
## (Second Attack)

- యోబు 2 : 7 : అపవాది యెహోవా సన్నిధి నుండి బయలు అరికాలు మొదలుకొని నడినెత్తి వరకు బాదగల కురుపులతో యోబును మొత్తెను.
- యోబు 2:8 : అతడు ఒళ్ళు గోకుకొనుటకై చిల్లపెంకు తీసుకొని బూడిదలో కూర్చుండగా.
- యోబు 2 : 9 : అతని భార్య వచ్చి - నీ వాకను యదార్థతను వదలకుందువా? దేవుని దూషించి మరణము కమ్మనెను.
- యోబు 2:10 : అందుకతడు - మూర్ఖురాలు మాటలాడునట్లు నీవు మాట్లాడుచున్నావు. మనము దేవుని వలన మేలు అనుభవించుదుమా, కీడు అనుభవింప తగదా అనెను. ఈ సంగతులలో ఏ విషయమందును యోబు నోటి మాటతోనైనను పాపము చేయలేదు.

## 5. పెరిజ్జీయులు (The Peresites)
## "(పట్టణముల యందు నంచరించువారు)"

- వారు నగరాలలో మరియు పట్టణాలలో నివశించుచు, భద్రతను ఆదరణను కలిగియున్నవారు. ఆ విదానమును కోరువారు.
- యెహోషువా 6 : 1 : ఆ కాలమున ఇశ్రాయేలీయుల భయము చేత ఎవడును వెలుపలికి పోకుండను లోపలికి రాకుండను యెరికో పట్టణ ద్వారము గట్టిగా మూసివేయబడెను.
- వారు ఇశ్రాయేలీయులను తిరస్కరించి మరియు ఎదురించి యుండిరి. అయితే దేవుడు కలుగజేసుకొని వారి గోడలను కూలగొట్టాడు.
- అట్టి ఆత్మ కలిగిన వారు పరిపాలన మనస్థత్వాన్ని కలిగి పట్టణాల్లో మరియు నగరాల్లో సంచరించుచుండిరి.
- వారి గురి లేక ఆశయము. సువార్త వారి పట్టణాల్లో ప్రవేశించకుండ నిరోదించి, వారే పరిపాలించుట.
- దేవుని ప్రజలు మరియు దేవుని సంఘము ఎక్కడ ఉంటే అక్కడ వారికి వ్యతిరేకంగా పోరాటము చేసి దేవుని ఆలోచనా విదానాన్ని నాశనము చేయడము వారి ఉద్దేశ్యమై యున్నది.

○ వారు చెలామణి చేయుచున్న ప్రాంతములో సంఘస్థాపన జరుగనియ్యరు. సంఘము సత్యముతో నిండి పరిశుద్ధతతో కూడియున్నది.

○ వారు నిన్ను సాక్షిగా ఉండనియ్యరు. కావున మనిషి నీ దేవుడెవరో చూడాలి.

○ వారు నీలో దాగియున్న దేవుని రాజ్యము యొక్క మంచి వెతకాలి.

○ అపో॥కా 4:18 : అప్పుడు వారిని పిలిపించి - మీకు యేసు నామమును బట్టి ఎంత మాత్రమును మాట్లాడకూడదు. బోధింపకూడదని అజ్ఞాపించిరి.

○ అపో ॥కా 4 :19: అందుకు పేతురును యోహాను - వారిని చూచి దేవుని మాట వినుటకంటే మీ మాట వినుట దేవుని దృష్టికి న్యాయమా ? మీరే చెప్పండి.

○ అపో ॥ కా 5:28: ప్రధాన యాజకుడు వారిని చూచి - మీరు ఈ నామమును బట్టి బోధింపకూడదని మేము మీకు ఖండితముగా ఆజ్ఞాపించలేదా? ఇదిగో మీరు యెరూషలేమును బోధతో నింపి యీ మనుష్యుని హత్య మా మీదికి తేవలెనని ఉద్దేశించుచున్నారని చెప్పెను.

○ అపో ॥ కా 5 : 40 : వారతని మాటకు సమ్మతించి, అపోస్థలులను పిలిపించి కొట్టించి - యేసు నామమును బట్టి మీరు బోధింపకూడదని ఆజ్ఞాపించి వారిని విడుదలచేసిరి.

○ అపో ॥ కా 18 : 10:- నేను నీకు తోడైయున్నాను, నీకు హాని చేయుటకు నీ మీదికి ఎవడును రాడు, ఈ పట్టణములో నాకు బహుజనమున్నదని పౌలుతో చెప్పెను.

## 6. గెర్గెషీయులు

## (The Girgashites)

○ వారు భూ అడుగు బాగమున సంచరించువారు.

○ ఈ పేరు యొక్క ఆత్మీయ అన్వంపు అర్ధమేమనగా, ఆత్మ సంబందంగా అపవిత్రులు భూమిపై తిరుగువారు.

○ దురాత్మ సమూహ సంబంధులు (ఎఫెసీ 6 : 12)

○ లూకా 8 :2 : పండ్రెండు మంది శిష్యులును, అపవిత్రాత్మలును వ్యాధులును పోగొట్టబడిన కొందరు స్త్రీలును అనగా ఏడు దయ్యములు వదిలిపోయిన మగ్ధలేనే అనబడిన మరియము, హేరోదు యొక్క గృహ నిర్వాహకుడగు కూజా భార్యయగు యోహన్నయు, సూసన్నయు ఆయనతో కూడా ఉండిరి.



○ మార్కు 9 : 20 : వారాయన యొద్దకు వానిని తీసికొని వచ్చిరి. దయ్యము ఆయనను చూడగానే, వాని విలవిలలాడించెను. గనుక వాడు నేలపడి నురుగు కార్చుకొనుచు పొర్లాడుచుండెను.

○ ఎఫెసీ 6:12 : ఏలయనగా మనము పోరాడునది శరీరులతో కాదు గాని, ప్రధానులతోను, అధికారులతోను, ప్రస్తుత అందకార సంబందులగు లోకనాధులతోను, ఆకాశమండమందున్న దురాత్మల సమూహముతోను పోరాడుచున్నాము.

## 7. యెబూసీయులు

## (The Jebusites)

పాదము క్రింద త్రొక్కబడిన వారు త్రొక్కబడిన స్థలము

○ సృష్టికి ముందు ఏ విభజనము లేక సంకుచితముగా నుండి స్థితి (అవ్యక్తస్థితి) మరియు దిక్కుమాలిన స్థితి యందు సంచరించువారు.

○ దేవుని ఆలోచనా విదానముతో కూడిన ప్రతి పనిని మరియు మానవ జీవితాలను నాశనము చేయడమే వీరి పని. అట్టి ఆత్మస్వభావాన్ని వారు కలిగియున్నారు.

○ సంఖ్యా 13 : 29 : అమాలేకీయులు దక్షిణ దేశములో నివశించుచున్నారు, హిత్తీయులు, యెబూషీయులు అమోరీయుల కొండదేశములో నివశించుచున్నారు. కనానీయులు సముద్రము నొద్దను యోర్దాను నదీ ప్రాంతములలోను నివశించుచున్నారని చెప్పిరి.

○ న్యాయాధి 1 : 21 : యెరూషలేములో నివశించు యెబూసీయులను బెన్యామీనీయులు వెళ్ళగొట్టలేదు. యెబూసీయులు బెన్యా మీనీయులతో కూడ నేటి వరకు యెరూషలేములో నివశించుచున్నారు.

○ ఆశగల సమర్పణతో, పరిశుద్ధతలో విదేయత మరియు కార్యములతో యెబూసీయుల యొక్క సంకుచిత స్థితి మరియు వారి ఆత్మ స్వభావమును మన గృహాల నుండి పారద్రోలవలెను.

○ న్యాయాధి 1 : 28 : ఇశ్రాయేలీయులు బలవంతులైన తరువాత కనానీయుల చేత వెట్టి పనులు చేయించుకొనిరి కాని వారిని బొత్తిగా వెళ్ళగొట్టలేదు.

○ ఈ దినాల్లో కూడా అనేకులు స్వతంత్ర కలిగి యుండక పోవడానికి కారణమేమంటే వారిలో మరలా పాపానికి చోటివ్వడము మరియు ఒకటి రెండు జయాలు పొందగానే వాటితో సంతృప్తి చెందడము.

- కొద్ది మందిగా ఉన్న ఇశ్రాయేలీయులు అనేకమందిగా హెచ్చింపబడి ఐగుప్తీయుల మధ్య గొప్ప జాతిగా ఉన్నారు. వారి నుండి యూదులు పాఠమును నేర్చుకొని యుండలేదా? ఈ దినాల్లో కూడా సంఘము ఇందు నుండి నేర్చుకొనవలసినది ఉందా?
- న్యాయాది 1 : 27 : మనష్షీయులు బెత్షెయానును దాని పల్లెలను, దోరు నివాసులును దాని పల్లెలను, ఇబ్లెయామును దాని పల్లెలను, మెగిద్దో నివాసులను మెగిద్దో పలెల్లను స్వాధీన పరుచుకొనలేదు, ఏలయనగా కనానీయులు ఆ దేశములో నివశింపవలెనని గట్టి పట్టు పట్టి యుండిరి.
- న్యాయాధి 1 : 29 : ఎఫ్రాయిమీయులు వెళ్లగొట్టారా ...
- న్యాయాధి 1 : 30 బెబులూనీయులు వెళ్లగొట్టారా ....
- న్యాయాధి 1 : 34 : అమోరీయులు దానీయులను పల్లపు దేశమునకు దిగనియ్యక మన్యములనకు వారిని వెళ్లగొట్టిరి.

  - కనానీయులు వారి దేవతలను విడిచియుండలేదు. -
- యోహాను 8 : 35 దాసుడెల్లప్పడును ఇంటిలో నివాసముచేయడు, కుమారుడెల్లప్పడును నివాసము చేయును.

**యెబూసీయుల ఎలా వృద్ధి చెందారో చూడు:**

- 2 సమూ 5: 6 : యెబూసీయు దేశములో నివాసులై యుండగా రాజును అతని పక్షము వారును యెరూషలేమునకు వచ్చిరి.
- 2 సమూ 5 : 7 : యెబూసీయులు దావీదు లోపలికి రాలేడని తలంచి - నీవు వచ్చిన యెడల ఇచ్చట గ్రుడ్డి వారును కుంటి వారును నిన్ను తోలి వేతురని దావీదుకు వర్తమానము పంపియుండిరి. అయినను దావీదు పురమనబడిన సీయోను కోటను దావీదు స్వాధీన పరచుకొనెను.
- 2 కొరింథీ 10 : 4 : మా యుద్ధోప కరణములు శరీర సంబంధమైనవి కావు గాని దేవుని యెదుట దుర్గములను పడద్రోయ జాలినంత బలముకలవైయున్నవి.



**యెహోషువా (Joshua)**

- యెహోషువా 10 : 40 అప్పడు యెహోషువ మన్య ప్రదేశమును దక్షిణ ప్రదేశమును షెఫెలా ప్రదేశమును చరియల ప్రదేశమును వాటి రాజుల నందరిని జయించెను. ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవా ఆజ్ఞాపించినట్లు అతడు శేషమేమియు లేకుండ ఊపిరి గల సమస్థమును నిర్మూలము చేసెను.
- I కొరింథీ 16 : 13 : మెలుకువగా ఉండుడి, విశ్వాసమందు నిలకడగా ఉండుడి, పౌరుషము గలవారై యుండుడి, బలవంతులై యుండుడి.

**వందనములు మరియు నివాసయోగ్యముగా**
**నున్న ఈ భూమిపై నున్న సమస్థమును జయించుట**
**దేవుడు మీకు సహాయము చేయును గాక !**

**ఆమెన్**

----